**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 18.07.2019

**గిరిజనుల అటవీ హక్కుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ఆర్డినెన్సు తీసుకురావాలి.**

అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం చర్యలకు నిరసనగా గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న కలెక్టరేట్ల వద్ద చేయనున్న ఆందోళనలకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

తరతరాలుగా అడవులపై ఆధారపడి పోడు భూములను సాగు చేసుకుని జీవనం సాగిస్తున్న గిరిజనులను వారి భూముల నుండి తరిమేయడానికి కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నది. అడవులలోని ప్రకృతి సంపదను కార్పొరేట్లకు పందేరం చేయడానికి అటవీ హక్కుల చట్టానికి మార్పులు చేస్తున్నది. అటవీ హక్కుల చట్టం ప్రకారం సాగు చేసుకుంటున్న ప్రతి గిరిజనులకు 10 ఎకరాల భూమి ఇవ్వాలి. గిరిజనులు తమ పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నా ప్రభుత్వం నిరాకరిస్తోంది. జంతు సంరక్షణ పేరుతో గిరిజనులను అడవుల నుండి తరలించాలనే సుప్రీంకోర్టు తీర్పును పున:సమీక్షించేలా కేంద్రం అఫిడవిట్ దాఖలు చేయాలని డిమాండ్ చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం వెంటనే గిరిజనుల భూమి రక్షణకు ఆర్డినెన్సు తీసుకురావాలని కోరుతున్నది. గిరిజనుల హక్కుల రక్షణకు ఆదివాసీ మంచ్, గిరిజన సంఘం తలపెట్టిన ఆందోళనలకు సిపిఐ(యం) సంపూర్ణమద్దతు తెలియజేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం అటవీహక్కుల చట్టాన్ని అమలు చేయాలని, గిరిజనులకు సొంతమైన భూములను ప్రైవేటు పరం చేయడం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి